# 55- జిహాద్ (ధర్మ పోరాటం) ఘనత

﴿يَاأَيُّهَا الَّذِينَ آمَنُوا هَلْ أَدُلُّكُمْ عَلَى تِجَارَةٍ تُنْجِيكُمْ مِنْ عَذَابٍ أَلِيمٍ، تُؤْمِنُونَ بِاللهِ وَرَسُولِهِ وَتُجَاهِدُونَ فِي سَبِيلِ اللهِ بِأَمْوَالِكُمْ وَ أَنْفُسِكُم ذَلِكُمْ خَيْرٌ لَكُمْ إِنْ كُنْتُمْ تَعْلَمُونَ﴾ الصف ١١

**విశ్వాసులారా! మిమ్మల్ని వ్యధాభరితమైన శిక్ష నుండి రక్షించే వ్యాపారమేమిటో నేను మీకు తెలుపనా? అల్లాహ్ ను, ఆయన ప్రవక్తను విశ్వసించండి. అల్లాహ్ మార్గంలో మీ సంపదలను, మీ ప్రాణాలను ధారపోసి పోరాడండి. మీరు గనక గ్రహిస్తే ఇదే మీకు మేలైనది.** (61: సఫ్: 10,11).

عن أبي هريرة ﷺ قال: أن رسول الله ﷺ سئل أي العمل أفضل؟ قال: **إيمان بالله ورسوله** قيل: ثم أي؟ قال: **الجهاد في سبيل الله**، قيل: ثم ماذا؟ قال: **حج مبرور**.

అబూ హురైరః ﷺ కథనం: అన్నిటికంటే శ్రేష్ఠమైన ఆచరణ ఏమిటి? అని ప్రశ్న వచ్చింది. దానికి ప్రవక్త ﷺ "**అల్లాహ్ ను, ఆయన ప్రవక్త ﷺ ను విశ్వసించుట.** ఆ తరువాత ఏది అని వచ్చిన ప్రశ్నకు "**అల్లాహ్ మార్గంలో పోరాడటం**" అని చెప్పారు. ఆ తరువాత శ్రేష్ఠమైన ఆచరణ ఏది? అని

అడిగినందుకు **"సమ్మతింపబడిన హజ్"** అని సమాధానమిచ్చారు ప్రవక్త ﷺ. (బుఖారి, ముస్లిం).

وعن أنس ﷺ أن رسول الله ﷺ قال: **لغدوة فى سبيل الله أو روحة خير من الدنيا وما فيها**

**"అల్లాహ్ మార్గంలో ఒక ప్రొద్దు లేక ఒక సాయంకాలము గడుపుట, ప్రపంచం మరియు అందులో ఉన్నవాటన్నింటి కంటే ఎంతో ఉత్తమం"** అని ప్రవక్త ﷺ తెలిపారని, అనస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు. (బుఖారి, ముస్లిం).

وعن عبد الرحمن بن جبير ﷺ قال: قال رسول الله ﷺ: **ما اغبرت قدما عبد في سبيل الله فتمسه النار**

**"అల్లాహ్ మార్గంలో దుమ్ముపట్టిన దాసుని పాదాలు నరకములో చేరవు"** అని ప్రవక్త ﷺ సెలవిచ్చారని, అబ్దుర్ రహ్మాన్ బిన్ జుబైర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు. (బుఖారి).

وعن أبي هريرة ﷺ قال: قيل: يا رسول الله ما يعدل الجهاد في سبيل الله؟ قال: **((لا تستطيعونه))** فأعادوا عليه مرتين أو ثلاثا،كل ذلك يقول: لا تستطيعونه، ثم قال: **((مثل المجاهد في سبيل الله كمثل الصائم القائم القانت بآيات الله لا يفتر من صلاة ولا صيام حتى يرجع المجاهد في سبيل الله))**

అబూ హురైర రజియల్లాహు అన్హు కథనం: అల్లాహ్ మార్గంలో పోరాడడం లాంటి ఆచరణకు సరిసమానమైన ఆచరణ మరేదైనా ఉందా? అని ప్రవక్త ﷺ ముందు ప్రశ్నించడం జరిగింది. దానికి ప్రవక్త ﷺ **"అది చేసే స్థోమత మీలో లేదు"** అని సమాధానమిచ్చారు. **వారు తిరిగి రెండు మూడు సార్లు ప్రశ్నించారు. ప్రవక్త ﷺ మీలో చేసే స్థోమత లేదు అనే బదులిచ్చారు.** చివరికి ఇలా చెప్పారుః **అల్లాహ్ మార్గంలో వెళ్ళిన యుద్ధవీరునికి సరిసమానంగా ఏదైనా ఆచరణ ఉంటే అది అతను తిరిగి**

**వచ్చే వరకు అలసిపోకుండా నమాజులు, ఉపవాసాలు పాటిస్తూ, అల్లాహ్ అయతులను పఠిస్తూ ఉండేవానీ లాంటి ఆచరణ ఉంటుంది".** (బుఖారి, ముస్లిం).

## విశేషాలుః

1– అల్లాహ్ మార్గంలో పోరాడడం ఘనతగల విషయం.

2– అన్ని రకాల ఆచరణలోకెల్లా జిహాద్ అతి ఉత్తమమైనది.

3– నరకాగ్ని నుండి రక్షణకు అది ఒక మంచి కారణం.